Regd. No. H/NL 18

ఒక్కప్రతి 40 పైసలు

శుక్రవారం 7-2-75

**కౌసా +**

చెందామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కళ్ళె త్రీగా తెగిపోయి హాయిగా నుండును. ఇసినోఫీలియా కు చాలామందిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లీ రు 6-00

వి. యస్. ఫార్మా
రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 6

ACC ఫుస్ఫటెడ్ ఫర్టిలైజర్

నే

సదా వాడండి

# అసంతృప్తివర్గం విజృంభణను తగ్గించాడు ముఖ్యమంత్రి!

ఉభయ శాసనసభల సమావేశాలు సాగిపోతున్నాయి – ఏ సంఘటనలూ అవాంతరాలు లేకుండా. గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞతాపూర్వకమైన అభినందనలు తెలిపే తీర్మానాన్ని రెండు సభలూ అంగీకరించాయి.

కొత్తగా స్పీకరుగా ఎన్నికైన శ్రీ రేవాల దశరథ రామరెడ్డి చాలాకాలంనుండి అనుభవం సంపాదించుకున్న వ్యక్తివలె శాసనసభా వ్యవహారాలు హుందాగా నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి సమర్థుడైన వ్యక్తిని స్పీకరుగా ఎన్నుకుని పరిణత పొందుతున్న తన రాజకీయజ్ఞతను రుజువు చేసుకున్నారు.

మునుపటిముఖ్యమంత్రులవలెకాక పార్టీ నాయకుడుగా వెంగళరావు వారంరోజుల్లో పార్టీ సమావేశాలు మూడింటిని జరిపారు. శాసనసభలు ఎన్నాళ్ళు జరిగినా పార్టీ మీటింగులు జరగడం, ప్రభుత్వం నిర్వహించాల్సిన కార్యక్రమాలు చర్చించడం ఇంతవరకు సాంప్రదాయంగా రాలేదు; ముఖ్యమంత్రి తలచినప్పుడే పార్టీ అస్తిత్వం గుర్తుకు వచ్చేది.

అందుచేత ముఠాలుగా చర్చలు జరుపుకోవడమేవుండేది. పార్టీ నాయకుని ఎదుట వ్యతిరేక కార్యకలాపాలను చర్చించుకోవడం అనే పార్టీసభ్యుల హక్కును గుర్తించే కొత్త సంప్రదాయం ప్రారంభమైంది. దీనికి కారణం ముఠాలకు, గూడుపుఠాణీలకు అతీతంగా పార్టీ వ్యవహారాలు నడపాలనే వెంగళరావు ఆకాంక్ష. తనకై ముఠా లేనప్పుడు, పార్టీముఠాల మయమైనప్పుడు, ఏ నాయకుడైనా చేసేది, చేయాల్సినది ఇదేకదా!

అందుకనే మొదటిపార్టీ మీటింగులో అసమ్మతివర్గం గలాటాచేస్తే పార్టీ కార్యదర్శి పుల్లారెడ్డి దానిని దాచిపుచ్చాలని

మా హైదరాబాదు విలేఖరి

ప్రయత్నించాడు; గలంమిథ్య పలాయనం మిథ్య అన్నాడు. పార్టీ చర్చలలో ఉద్రిక్తత కూడా లేదన్నాడు. కాని అక్కడేవుండిన పత్రికా విలేఖరులను ఎట్లా మభ్యపరచగలడు? పైగా అసమ్మతీయుల నాయకుడు గోవిందసింగ్ జరిగినదానికి చిలవలు పలవలు చేర్చి పత్రికల వారికి చెపుతున్నపుడు, ఇది సరియైన పద్ధతి కాదుకదా?

అందుకనే పార్టీనాయకుడు వెంగళరావు పార్టీలో జరిగిన గలాటా ధృవపరిచారు. కొన్ని విషయాలను దాచాలని ప్రయత్నించడం వృథా అని ఆయనకు తెలుసు. ఎంతవరకు సత్యదూరంకాకుండా ఉండాలనేది ఆయన నిర్ణయించుకొని, అసమ్మతివర్గం గోరంతనుకొండంతలుగా చిత్రించిన గలాటావార్తల ఉధృతం తగ్గించేట్టు చెప్పారు. లేకపోతే మర్నాడు పత్రికలు అసమ్మతివర్గం "వీరోచిత పోరాటా"న్నే ప్రకటించాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి ఇచ్చిన వివరాల దృష్ట్యా అసమ్మతీయుల ఆశలు నిరాశలయ్యాయి ఉన్నది, జరిగినది ఒప్పుకోవడం అనే సత్సాంప్రదాయాన్ని మళ్ళీ వెంగళరావు పునరుద్ధరించారు. బలవంతులైన శక్తులను ఎదుర్కోవడానికి సత్యం మంచి బలమైన ఆయుధం.

తర్వాత పార్టీ మీటింగులు మరీ ప్రశాంతంగా జరిగిపోవడానికి ఇదేకారణం. అదే కాదు, శాసనసభలలో విచ్చలవిడిగా ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం అసమ్మతివర్గానికి పోయింది. వారు ఎంత తీవ్రంగానైనా పార్టీలో విమర్శలు చేసుకోవచ్చుకదా! దాంతోపాటు వారి వ్యతిరేకతకు వత్తిసేటికూడా ఉంటుంది ఎందుకంటే, పార్టీలో నుండి పోవడానికి వారెవరూ సంసిద్ధులుకారు.

పార్టీలో ఏర్పడిన యీ స్థబ్దత వల్ల శాసనసభా కార్యకలాపాల్లో 'మసాలా' లోపించింది. అసమ్మతివర్గం వేసిన ఒక తప్పటడుగు ఫలితంగా ప్రతిపక్షం బాగా బలహీనపడింది.

ప్రతిపక్షంలో అప్రతిహతుడు, సమర్థుడు సి. వి. కె. రావు గవర్నరు ప్రసంగపాఠం చదువుతున్నంతసేపూ సమానాంతరంగా తానూ ప్రసంగించాడు-ఆ నిమగ్నతకు సంతోషించాల్సిందే! రావుతో సమానంగా తూగగల వ్యక్తి రిపబ్లికన్‌పార్టీ సభ్యులు ఉన్నారా? ప్రతిపక్షాలుగా వ్యవహరిస్తున్న మిగతావారిలో చమత్కార ధోరణిలో మాట్లాడేది రావుమాత్రమే. సినిమా పరిశ్రమాభివృద్ధి గూర్చి మాట్లాడుతూ న. శ్రీ. కె. వి. ఒక్క నటుడు అని ఒక వెంగులు విసిరారు. నెల్లూరీయుడుగా శ్రీ వాసులురెడ్డికూడా చమత్కారంగా మాట్లాడ దంలో రావుకు తీసిపోరు. కాని ఆయనలో నటనాశక్తిని రావు ఎక్కడ పసికోరిందాడో అనేది అంతుపట్టని విషయం.

నాలుగురోజుల చర్చల అనంతరం ముఖ్యమంత్రి నిష్కర్షగా సమాధానమిచ్చారు. అదనపు భూమి పన్నులపై రాబోయే చర్చలకు ముందుగానే సమాధానమిచ్చారు. ధాన్యసేకరణకు తీవ్రమైన చర్యలు తీసుకుంటామన్నారుగాని, ధాన్య వ్యాపారం ప్రభుత్వం తీసుకొనే యంత్రాంగం లేదన్నారు. అలాగే చెరుకు మిల్లులు జాతీయంచేసే ప్రసక్తి లేదన్నారు. ప్రతిపక్షసభ్యుల విమర్శల కన్నిటికి సమాధాన మిచ్చారు.

గత అసెంబ్లీలో పేరులొట్టపాలెం టీవికట్ వ్యవహారం చాలా తీవ్రమైన విమర్శలకు గురి అయింది దానిలో ఎందరో నాయకులు ఇరుక్కున్నారన్నారు. అది మరొక ఆందోళనకుకూడా కారణం కావచ్చునన్నారు. ముఖ్యమంత్రి అందుపై జస్టిస్ కుప్పుస్వామితో ఏకసభ్య విచారణ కమిటీ నియమించారు. ఆ నివేదిక ప్రభుత్వం ముందున్నది. ఈసారి శాసనసభలముందు ఆ రిపోర్టు ఉంచడానికి ముఖ్యమంత్రి ఇటీవల సంసిద్ధత ప్రకటించారుకూడా.

ఆ రిపోర్టులో ఎవరెవరిపైనో అభియోగాలు ఉంటాయనుకోవడం భ్రమ. కంట్రాక్టుల ఇవ్వడంలో కొందరపొట్ల,

—కారవ 6 వ పేజీలో

## 'పినాకిని' నశించాలి!


### బ్లాక్ మార్కెట్ వర్ధిల్లాలి!!

మేము చేసింది చేస్తున్నది ఒకేటక తప్పా!? ఏవస్తువయినా ఉత్పత్తిదారులు నిర్ణయించిన ధరకే అమ్ముతున్నాం! వస్తువుల కొరతలోనూ అలాగే చేస్తాం. సరకుల లభ్యాన్నిబట్టి ధరలు మార్చడం మాచేతకాదు, అది మాఆశయమూకాదు అదే మాతప్పయితే మన్నించమంటున్నాం. పినాకిని ప్రజల్ని ఆలోచించమంటున్నాం,

ఎల్లవేళలా మీ సౌకర్యార్థం పరితపించే

పినాకిని కుటుంబం.

## ఆలిండియా టోర్నమెంట్స్-బుచ్చిరెడ్డిపాళెం



బుచ్చిరెడ్డిపాళెం ఆలిండియా టోర్నమెంట్సువారి అధ్వర్యాన జనవరి 31; ఫిబ్రవరి 1, 2 తేదులలో జరిగిన ఆటలపోటీలలో అశేష జనసమూహాన్ని ఆకర్షించిన బాపట్ల సీతారామరాజు మెమోరియల్ - సౌత్‌సెంట్రల్ రైల్వే విజయవాడ టీములమధ్య చెడుగుడుపోటీ ఫైనల్ ఆట.

## సుందరరాజులు అండ్ కో మరియు శ్రీనివాస ఏజన్సీస్

నెల్లూరు - మద్రాసు

# రైతాంగానికి ఆహ్వానము

1975 ఫిబ్రవరి 16 తేది మధ్యాహ్నం 2 గంటలకు గాంధీనగర్‌లో రైతాంగానికి కన్నులపండుగచేసే

## —— వ్యవసాయాభివృద్ధి ప్రదర్శనల ప్రారంభోత్సవం ——

భారతదేశంలో మొట్టమొదట ఐ. యస్. ఐ. మార్కుపొందిన ఫీల్డ్‌మార్షల్ ఆయిల్ ఇంజను 6 హెచ్.పి, 650 ఆర్. పి. యం ప్రదర్శించే

## "బాట్లీబాయ్" స్టాలును

సభాపతి శ్రీ రేబాల దశరథరామరెడ్డి ప్రారంభించెదరు.

డి. పి. యఫ్. పంపుసెట్లు, మోటార్ల ప్రదర్శనశాల డి. పి. ఎఫ్. స్టాలును

మైనర్ ఇరిగేషను శాఖామాత్యులు శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రారంభించెదరు.

జి. ఇ. సి. మోటార్లు, పంపుసెట్లు, మరియు ఎ. ఇ. ఐ. మోటార్లు, మోనో బ్లాకుల ప్రదర్శనశాల జి. ఇ. సి మరియు ఎ. ఇ. ఐ. స్టాలును

రోడ్లు, భవనాల శాఖామాత్యులు శ్రీ చనుమోలు వెంకటరావు ప్రారంభించెదరు.

ఎస్. ఎఫ్. స్టాలును సుబ్బయ్య ఫౌండ్రీ మోనోబ్లాకులు, చెరకు క్రషర్లు, పంపులు, మోటార్ల ప్రదర్శనశాలను

వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ జె. చొక్కారావు ప్రారంభించెదరు.

## 'మాక్నెల్ & బేరి లిమిటెడ్' స్టాల్

కిల్‌బర్న్ స్టార్టర్స్, పంటలకు సంబంధించిన చీడలు, తెగుళ్ళ మందుల ప్రదర్శనశాలను

తమిళనాడు రవాణాశాఖామాత్యులు తిరు ఎస్. రామచంద్రన్ ప్రారంభించెదరు.

★ ★ ★ ★

ప్రారంభోత్సవానంతరం మధ్యాహ్నం 2-30 గం॥కు కస్తూరిదేవి విద్యాలయంలో

ఉత్తరప్రదేశ్ మాజీగవర్నరు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్వర్యమున

# రైతుమహాసభ

జరుగును. మంత్రులందరూ పై సభలో పాల్గొనెదరు.

★ ★ ★ ★

**రైతు సోదరులారా!**

పై రెండు కార్యక్రమాలూ మీకు, మీ సమస్యలకు, మీ శ్రేయస్సుకు సంబంధించినవి గనుక అవి మీ ఇంట జరిగే కార్యాలుగా భావించి, దీన్నే ఆహ్వానంగా స్వీకరించి విచ్చేయ ప్రార్థన. పెట్రోలు, కాగితం ధరలు విపరీతంగా పెరిగిపోయిన ఈ రోజుల్లో వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నా, ఆహ్వానాలు అందించాలన్నా ఎంతభారమో మీరు ఎరుగనిదికాదు. కాబట్టి పత్రికాముఖంగా పంపుకుంటున్న ఈ ఆహ్వానాన్నే మీయింటికొచ్చి పిల్చినట్లు భావించి, తప్పక పై రెండు కార్యక్రమాలలో పాల్గొన ప్రార్థన.

ఇట్లు, మీవాడు

దొరస్వామి

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparaluvari Street, Nellore A. P.